**సదానంద్ వసంత్**

జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) చీఫ్‌గా సదానంద్ వసంత్ దాతె మార్చి 31న నియమితులయ్యారు. 2026, డిసెంబర్ 31 వరకు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. అదేవిధంగా 1990 బ్యాచ్ రాజస్థాన్ క్యాడర్ ఐపీఎస్ అధికారి రాజీవ్ కుమార్ 'బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్, డెవలప్‌మెంట్'కు డైరెక్టర్ జనరల్‌గా నియమితులయ్యారు. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌కు యూపీకి చెందిన ఐపీఎస్ అధికారి పీయూష్ ఆనంద్ కొత్త చీఫ్‌గా ఎంపికయ్యారు.



# కృషి విజ్ఞాన కేంద్రాల ఏర్పాటుకు సిఫారసు చేసిన కమిటీ?

గ్రూప్స్ ప్రత్యేకం




1. స్టేట్‌మెంట్స్
   ఎ. తెలంగాణలో ఎర్రనేలలు 48 శాతం, నల్లరేగడి నేలలు 25 శాతం వరకు ఉన్నాయి
   బి. నల్లరేగడి నేల్లో పండాల్సిన పత్తి పంటను ఎర్రనేలలతో సహా ఇతర రకాల నేలల్లో కూడా వాణిజ్య ప్రయోజనాల దృష్ట్యా పండించడం రైతుల ఆత్మహత్యలకు ఒక కారణం
   **సరైన సమాధానాన్ని గుర్తించండి?**
   1) ఎ సరైనది, బి తప్పు
   2) ఎ తప్పు, బి సరైనది
   3) ఎ, బి సరైనవి
   4) ఎ, బి తప్పు
2. **అఖిల భారత రుణ పెట్టుబడుల నమూనా సర్వే (2013) ప్రకారం దేశంలో రైతుల ఆస్తి-అప్పుల నిష్పత్తి 46 శాతం కాగా తెలంగాణలో ఈ నిష్పత్తి..**
   1) 70 శాతం 2) 72 శాతం
   3) 74 శాతం 4) 76 శాతం
3. **వ్యవసాయ రంగంలో 4 శాతం వార్షిక వృద్ధి రేటును సాధించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 2007లో ప్రారంభించిన కార్యక్రమం?**
   1) రాష్ట్రీయ సమ వికాస్ యోజన
   2) రాష్ట్రీయ కృషి వికాస్ యోజన
   3) రాష్ట్రీయ పరంపరాగత్ వికాస్ యోజన
   4) రాష్ట్రీయ కృషి సమ వికాస్ యోజన
4. **నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో (2021) నివేదిక ప్రకారం దేశంలో రైతు ఆత్మహత్యలు ఎక్కువగా నమోదైన మొదటి రాష్ట్రం?**
   1) మహారాష్ట్ర 2) మధ్యప్రదేశ్
   3) ఉత్తరప్రదేశ్ 4) పంజాబ్
5. **కేంద్ర ప్రభుత్వం 2015లో ప్రారంభించిన నీరాంచల్ కార్యక్రమం లక్ష్యం కానిది?**
   1) వర్షపు నీటి వృథాను అరికట్టి భూగర్భ జలాల మట్టాన్ని పెంచడం
   2) వ్యవసాయానికి నీటిపారుదల సామర్థ్యాన్ని పెంచడం
   3) నేల సారవంతాన్ని 50 శాతానికి పైగా పెంచడం
   4) వర్షాధార వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం
6. **సాగునీటి సదుపాయం లేని భూములకు సాగునీటి సదుపాయాన్ని కల్పించే లక్ష్యంతో 2015లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకం?**
   1) ప్రధాన మంత్రి సించాయీ యోజన
   2) ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజన
   3) ప్రధాన మంత్రి కృషికార్ పరియోజన
   4) ప్రధాన మంత్రి కృషి వికాస్ యోజన
7. **ఈ-నామ్ సిస్టమ్‌కు సంబంధించి సరికాని అంశం?**
   1) రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు పారదర్శక విధానంలో గిట్టుబాటు ధరను కల్పించడం
   2) రైతుల వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాల సందర్భంలో మధ్య దళారుల మోసాలను నియంత్రించడం
   3) రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధర లభించని సందర్భంలో కేంద్ర ప్రభుత్వం తగిన నష్టపరిహారాన్ని కల్పించడం
   4) రైతుల వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం తర్వాత వారికి సంబంధించిన డబ్బును నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి పంపించడం
8. **తెలంగాణ ప్రభుత్వం 2018లో ప్రారంభించిన రైతుబంధు పథకం ద్వారా ఎంత మంది రైతులు ప్రయోజనం పొందుతున్నారు?**
   1) 50 లక్షలు 2) 54 లక్షలు
   3) 58 లక్షలు 4) 62 లక్షలు
9. **రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలను నివారించడానికి 2015లో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రం?**
   1) సుఖీభవ 2) సుఖినోభవంతు
   3) సురక్ష 4) సుభిక్ష

10. **జతపర్చండి (వ్యవసాయ రంగ సమస్యల పరిష్కారానికి సంబంధించి)**

| కమిషన్ | సంవత్సరం |
|---|---|
| ఎ. కోనేరు రంగారావు కమిషన్ | 1. 2000 |
| బి. జయతీఘోష్ కమిషన్ | 2. 2004 |
| సి. రాధాకృష్ణ కమిషన్ | 3. 2007 |
| డి. జస్టిస్ పీఏ చౌదరి కమిషన్ | 4. 2004 |

   1) ఎ-1, బి-2, సి-3, డి-4
   2) ఎ-4, బి-3, సి-1, డి-2
   3) ఎ-3, బి-4, సి-2, డి-1
   4) ఎ-2, బి-4, సి-3, డి-1

11. **దేశంలో కృషి విజ్ఞాన కేంద్రాల ఏర్పాటుకు సిఫారసు చేసిన కమిటీ?**
   1) మోహన్ సింగ్ మెహతా కమిటీ 2) సీఆర్ రావు కమిటీ
   3) స్వామినాథన్ కమిటీ 4) అజిత్ సింగ్ కమిటీ

12. **జతపర్చండి.**

| అంశం | సంవత్సరం |
|---|---|
| ఎ. జాతీయ వ్యవసాయ విధానం | 1. 2004 |
| బి. జాతీయ రైతు విధానం | 2. 1976 |
| సి. వ్యవసాయ కమిషన్ | 3. 2000 |
| డి. జాతీయ వ్యవసాయదారుల కమిషన్ | 4. 2007 |

   1) ఎ-3, బి-4, సి-2, డి-1
   2) ఎ-2, బి-3, సి-1, డి-4
   3) ఎ-1, బి-2, సి-3, డి-4
   4) ఎ-4, బి-1, సి-2, డి-3

13. **ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన అగ్రి హబ్ లక్ష్యం?**
   1) వ్యవసాయానికి టెక్నాలజీని జోడించడం
   2) వ్యవసాయ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌ను కల్పించడం
   3) వ్యవసాయానికి అవసరమైన ఉత్పాదకాలను సబ్సిడీకి అందించడం
   4) వ్యవసాయానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడం
14. **ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రైతు ఆత్మహత్యలపై అధ్యయనానికి నియమించిన కమిషన్?**
   1) రామచెన్నారెడ్డి కమిషన్
   2) మహదేవప్ప కమిషన్
   3) మురళీధర్ రెడ్డి కమిషన్
   4) మహేశ్వరరావు కమిషన్
15. **తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2018లో ప్రారంభించిన రైతు బీమా పథకం ద్వారా అందించే ఎక్స్‌గ్రేషియా?**
   1) రూ.3 లక్షలు 2) రూ.5 లక్షలు
   3) రూ.8 లక్షలు 4) రూ.10 లక్షలు
16. **కొండా లక్ష్మణ్ బాపూజీకి సంబంధించి సరికాని అంశం?**
   1) హైదరాబాద్ రాష్ట్రంలో 1950లో చేనేత సహకార సంఘాన్ని ఏర్పాటు చేశాడు
   2) కొండా లక్ష్మణ్ బాపూజీని మాడపాటి హనుమంతరావు 'సహకార రత్న' బిరుదుతో సత్కరించాడు
   3) తొలి దశ తెలంగాణ ఉద్యమ సమయంలో మంత్రి పదవికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమానికి ప్రేరణ కలిగించాడు
   4) దళిత, గిరిజన, ఆదివాసీ మహిళల హక్కుల కోసం దశాబ్దాల పాటు పోరాటం చేసిన అభ్యుదయవాది
17. **1950 నుంచి తెలంగాణలో చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాన్ని కల్పిస్తున్న హైదరాబాద్ స్టేట్ హ్యాండ్లూమ్ వీవర్స్ అపెక్స్ కో ఆపరేటివ్ సొసైటీ పేరును ఏ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ కో ఆపరేటివ్ సొసైటీగా మార్చారు?**
   1) 1975 2) 1976
   3) 1977 4) 1978
18. **జాతీయ చేనేత దినోత్సవం?**
   1) ఆగస్ట్ 7 2) ఆగస్ట్ 8
   3) ఆగస్ట్ 9 4) ఆగస్ట్ 10
19. **ప్రపంచ చేనేత వస్త్రాల తయారీలో భారతదేశం వాటా?**
   1) 70 శాతం 2) 75 శాతం
   3) 80 శాతం 4) 85 శాతం

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-3, | 2-3, | 3-2, | 4-1, |
| 5-3, | 6-2, | 7-3, | 8-3, |
| 9-1, | 10-4, | 11-1, | 12-1, |
| 13-1, | 14-1, | 15-2, | 16-4, |
| 17-2, | 18-1, | 19-4, | 20-2, |
| 21-4, | 22-3, | 23-4, | 24-1, |
| 25-2, | 26-4, | 27-4, | 28-3, |
| 29-3, | 30-3. | | |

20. **చేనేత కార్మికులకు శిక్షణ, పనిముట్ల సరఫరా వ్యాపార సహకారం, మార్కెటింగ్ సదుపాయాల కల్పన లక్ష్యంతో 2000-01లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకం?**
   1) హ్యాండ్లూమ్ ప్రోత్సాహక యోజన
   2) దీన్‌దయాళ్ హాత్‌గార్గ్ ప్రోత్సాహక యోజన
   3) అటల్ హాత్‌గార్గ్ ప్రోత్సాహక యోజన
   4) పండిట్ మోహన్‌సింగ్ హాత్‌గార్గ్ ప్రోత్సాహక యోజన
21. **దేశంలో చేనేత రంగం అభివృద్ధి కోసం ఏ సంవత్సరంలో నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు?**
   1) 1980 2) 1981
   3) 1982 4) 1983

22. **జతపర్చండి (చేనేత రంగానికి సంబంధించి)**

| అంశం | సంవత్సరం |
|---|---|
| ఎ. ఎస్ఆర్ సత్యం కమిటీ | 1. 2000 |
| బి. అశోక్ మెహతా కమిటీ | 2. 1974 |
| సి. శివరామన్ కమిటీ | 3. 1985 |
| డి. హ్యాండ్లూమ్ రిజర్వేషన్ యాక్ట్ | 4. 1960 |

   1) ఎ-1, బి-2, సి-3, డి-4
   2) ఎ-4, బి-2, సి-3, డి-1
   3) ఎ-1, బి-4, సి-2, డి-3
   4) ఎ-3, బి-1, సి-2, డి-4

23. **సరికాని అంశాన్ని గుర్తించండి.**
   ఎ. హ్యాండ్లూమ్ పార్క్- భూదాన్ పోచంపల్లి
   బి. టెక్స్‌టైల్ పార్క్- వరంగల్
   సి. మెగా పవర్‌లూమ్ క్లస్టర్- నారాయణపేట
   1) ఎ, బి 2) బి
   3) బి, సి 4) సి
24. **అగ్గిపెట్టెలో పట్టే చేనేత చీరను తయారు చేసింది?**
   1) నల్ల పరంధాములు
   2) చింతకింది మల్లేషం
   3) చిలువేరు రామలింగం
   4) గజం అంజయ్య
25. **ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకం ద్వారా చేనేత కార్మికులకు కల్పిస్తున్న బీమా సదుపాయం?**
   1) రూ.2 లక్షలు 2) రూ.3 లక్షలు
   3) రూ.4 లక్షలు 4) రూ.5 లక్షలు
26. **స్టేట్‌మెంట్స్**
   ఎ. తెలంగాణలో వ్యవసాయం తర్వాత ఎక్కువ మంది కార్మికులు చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు
   బి. తెలంగాణ నుంచి జరిగిన మొదటి వలసలు చేనేత కార్మికులవే
   సి. తెలంగాణలో రైతుల ఆత్మహత్యల తర్వాత ఎక్కువ ఆత్మహత్యలు చేనేత రంగంలో నమోదయ్యాయి
   **సరైన సమాధానాన్ని గుర్తించండి?**
   1) ఎ సరైనది, బి, సి తప్పు
   2) ఎ తప్పు, బి, సి సరైనవి
   3) ఎ, బి సరైననవి, సి తప్పు
   4) ఎ, బి, సి సరైనవి
27. **చేనేత రంగం, ఇతర చేతివృత్తులు సంక్షోభంలో పడటానికి కారణం కాని అంశం?**
   1) ఆర్థిక సంస్కరణలు
   2) ప్రపంచీకరణ
   3) మార్కెట్ మాయాజాలం
   4) ప్రపంచ ఆర్థిక వ్యవస్థ సేవా రంగంవైపు మళ్లడం
28. **మైదాన పవర్‌లూమ్స్ పథకం కింద ఎంపికైన ప్రాంతం?**
   1) నారాయణపేట 2) సిద్దిపేట
   3) సిరిసిల్ల 4) వరంగల్
29. **ప్రపంచీకరణ అనంతరం చేనేత రంగంలో తలెత్తిన సంక్షోభాన్ని నివారించి చేనేత రంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో సమీకృత చేనేత శిక్షణ కార్యక్రమం, సమీకృత చేనేత క్లస్టర్ అభివృద్ధి పథకం, దీన్‌దయాళ్ హాత్ గార్గ్ ప్రోత్సాహక యోజన, వర్క్‌షెడ్ కమ్ హౌసింగ్ పథకాలను విలీనం చేసి రూపొందించిన పథకం?**
   1) సమీకృత చేనేత ప్రాంత అభివృద్ధి యోజన
   2) సమీకృత చేనేత క్లస్టర్ అభివృద్ధి పథకం
   3) సమీకృత చేనేత రంగ అభివృద్ధి పథకం
   4) సమీకృత చేనేత వస్త్ర మార్కెటింగ్ యోజన
30. **ఏ కమిటీలు పవర్‌లూమ్ రంగాన్ని, జెట్‌లూమ్ రంగాన్ని ప్రోత్సహించాలని సిఫారసు చేశాయి?**
   1) శివరామన్ కమిటీ, అనంతరాయన్ కమిటీ
   2) శివరామన్ కమిటీ, అశోక్ కుమార్ కమిటీ
   3) అశోక్ మెహతా కమిటీ, శివరామన్ కమిటీ
   4) శివరామన్ కమిటీ, మన్మోహన్ సింగ్ కమిటీ

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827

